


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
శనివారం 14 ఫిబ్రవరి 2026


### అందోలు జోగిపేట
# మున్సిపాలిటీ హస్తగతం....

- 16 స్థానాల్లో కాంగ్రెస్
- మూడు స్థానాల్లో బీఆర్ఎస్...
- ఒకరు ఇండిపెండెంట్ అభ్యర్థి....



**ఆందోల్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. శుక్రవారం ఓట్ల లెక్కింపుతో ఫలితాలను విడుదల చేసి, విజయం సాధించిన అభ్యర్థులను అధికారులు ప్రకటించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను అందోలు వద్ద మహిళా పాలిటేక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను 7 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి మూడు రౌండ్లలో ఓట్లను లెక్కించి ఫలితాలను విడుదల చేశారు. ఒక్కోరౌండ్‌లో 7 వార్డుల చోప్పున ఫలితాలను ప్రకటించారు. అందోలుజోగిపేట మున్సిపాలిటీలో హస్తం హావా కొనసాగింది. మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను 16 వార్డుల్లో కాంగ్రెస్, మూడు స్థానాల్లో బీఆర్ఎస్, ఒకరు స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ఎన్నిక ధృవీకరణ పత్రాలను అందజేశారు.

విజేతలు వీరే:

1వ వార్డు అరుణ్ కుమార్ (కాంగ్రెస్265), 2వ వార్డు కౌశికె రాజశేఖర్ (కాంగ్రెస్221), 3వ వార్డు మర్రి అరుణ కుమారి (కాంగ్రెస్146),
4వ వార్డు తిరుమల కల్పన (కాంగ్రెస్302), 5వ వార్డు కొత్తగొల్ల మాధవి (కాంగ్రెస్34), 6వ వార్డు రాచకొండ జ్యోతి ప్రదీప్‌గౌడ్ (కాంగ్రెస్301), 7వ వార్డు తొట్ల రామకృష్ణ (కాంగ్రెస్135), 8వ వార్డు నాగ రత్నంగౌడ్ (బీఆర్ఎస్92), 9వ వార్డు హెచ్.శోభారాణి నారాయణగౌడ్ (బీఆర్ఎస్57), 10వ వార్డు పి. రేఖా ప్రవీణ్ (కాంగ్రెస్70), 11వ వార్డు జీ.కల్పన నాగరాజ్ (కాంగ్రెస్28),

మిగతా 2 లో..

### సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలపై...
# ఎగిరిన జగ్గారెడ్డి జెండా!

- సంగారెడ్డిలో 22, సదాశివపేటలో 16 వార్డుల్లో
- కాంగ్రెస్ అభ్యర్థుల జయకేతనం
- సంపూర్ణ ఆధిక్యంతో పీఠాలను దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ
- విజయానికి సహకరించిన ప్రజలు, కార్యకర్తలు, నేతలకు
- నిర్మలా జగ్గారెడ్డి కృతజ్ఞతలు
- ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు మున్సిపాలిటీలను
- సమగ్రంగా అభివృద్ధి చేస్తానని వెల్లడి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలపై జగ్గారెడ్డి జెండా ఎగిరింది. ఈ రెండు మున్సిపాలిటీల్లోనూ ఛైర్మన్ పీఠాలను దక్కించుకోవడానికి అవసరమైన




మిగతా 2 లో..

## జిన్నారం మున్సిపాలిటీ హంగ్



- అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ కు రానీ స్పష్టమైన మెజారిటీ
- కీలకం కానున్న ఇండిపెండెంట్ లు
- హాట్ టాపిక్ గా మారిన మున్సిపల్ రాజకీయం

6 లో..

## పురపాలక పోరులో బి ఆర్ ఎస్ ఆధిపత్యం...

పటాన్ చెరు మేజర్ న్యూస్



7 లో..

### గడ్డపోతారం మున్సిపల్ పీఠం
# బీఆర్ఎస్ కైవసం

- ఫలితాల్లో కారు జోరు, కనిపించని కమలం




**జిన్నారం మేజర్ న్యూస్:** గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెల్లడించారు. మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ముగించారు. మొత్తం 18 వార్డులకు గాను 18 టేబుల్స్ వేసి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఫలితాల్లో టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించింది. ఫలితాల్లో 14 బి ఆర్ ఎస్ కైవసం చేసుకోగా, 3 కాంగ్రెస్, 1 ఇండిపెండెంట్ లు కైవసం చేసుకున్నారు.
ఫలితాలను గులాబీ

మిగతా 2 లో..

## చేర్యాల మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ కైవసం.

3 లో..

## అందోలు జోగిపేట

# మున్సిపాలిటీ హస్తగతం....



(మొదటి పేజీ తరువాయి..)

12వ వార్డు కొరబోయిన సరస్వతి (కాంగ్రెస్195), 13వ వార్డు పి.శివశేఖర్ (బీఆర్ఎస్288), 14వ వార్డు పి. ఉర్మిళ దుర్గయ్య (స్వతంత్ర అభ్యర్థి83), 15వ వార్డు ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు (కాంగ్రెస్205), 16వ వార్డు పి.శ్రీనివాస్ (కాంగ్రెస్333), 17వ వార్డు నేనావత్ మేఘరాణి (కాంగ్రెస్186), 18వ వార్డు బేగరి శశిరేఖ అనిల్ ( కాంగ్రెస్252), 19వ వార్డు అల్లె మంజుల శ్రీకాంత్ (కాంగ్రెస్131), 20వ వార్డు సోమిరెడ్డి గారి కృష్ణారెడ్డి (కాంగ్రెస్208)లు కౌన్సిలర్లుగా గెలుపొందారు.

సంబరాల్లో మంత్రి దామోదర్:

అందోలుజోగిపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో గెలుపొందడంతో పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సంబరాల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. పట్టణంలో బస్వవేశ్వర, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీజే సౌండ్, బ్యాండ్ చప్పుళ్లలు, బాణాసంచాలను కాలుస్తూ కాంగ్రెస్ పార్టీ సంబరాలను నిర్వహించింది. మంత్రి దామోదర్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులతో కలిసి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఈ విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## గడ్డపోతారం మున్సిపల్ పీఠం

# బీఆర్ఎస్ కైవసం

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీ ఆదిత్యాన్ని చాటింది. విజయం సాధించిన అభ్యర్థులకు కమిషనర్ ఎన్నికల అధికారుల సమక్షంలో ధ్రువీకరణ పత్రాలను అందించారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

కౌన్సిలర్ గా విజయం సాధించిన 18 మంది అభ్యర్థులు వీరే...

1వ వార్డు. కాంగ్రెస్ మాధవి బాలు గారి శ్రీనివాస్2వ వార్డు భాగ్యలక్ష్మి కోనకళ్ళ టిఆర్ఎస్ 3వ వార్డు. మద్దూరి మమతా పెంటేష్ టిఆర్ఎస్ 4 వ వార్డు మద్దూరి కార్తీక్ టిఆర్ఎస్ 5 వ వార్డు. టిఆర్ఎస్ గద్దె సుష్మ గణేష్6వ వార్డు టిఆర్ఎస్ గండి స్వప్న కుమార్ యాదవ్7వ వార్డు కాంగ్రెస్ రయుసా బేగం కాజిపల్లి8 వ వార్డు టిఆర్ఎస్ అరికెల సంధ్య సురేష్ 9వ వార్డు. టిఆర్ఎస్ ఆకుల మమత నవీన్ 10వ వార్డు. టిఆర్ఎస్ లక్ష్మ గౌని మహేందర్ గౌడ్11వ వార్డు. టిఆర్ఎస్ జలగారి మల్లేశం 12వ వార్డు. . టిఆర్ఎస్ ఠాకూర్ స్వాతి 13వ వార్డు టిఆర్ఎస్ కూతడి నవీన్ 14వ వార్డు. నిరుడి ప్రభావతి శ్రీనివాస్ టిఆర్ఎస్ 15వ వార్డు. ఇంద్రసేన కాంగ్రెస్ 16వ వార్డు టిఆర్ఎస్ ఎర్రోళ్ల అశోక్ 17వ వార్డు టిఆర్ఎస్ కుమ్మరి కృష్ణ 18 వ వార్డు. ఇండిపెండెంట్ పోతారం సతీష్ విజయం సాధించి కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. ఈ నెల 16 తేదీ మధ్యాహ్నం 12:30 మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల సహాయ అధికారి గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఏసిపి, సిఐ ఎం. రవీందర్ రెడ్డి, ఎస్సైలు కిష్టారెడ్డి, దశరథ్,పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలపై...

# ఎగిరిన జగ్గారెడ్డి జెండా!

(మొదటి పేజీ తరువాయి..)

మ్యాజిక్ ఫిగర్ ను కాంగ్రెస్ పార్టీ దాటేసింది. సంగారెడ్డిలో 38 వార్డులకు గాను 22 వార్డుల్లో, సదాశివపేటలో 26 వార్డులకు గాను 16 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయాలు సాధించారు. దీంతో ఈ రెండు మున్సిపాలిటీ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగిరింది.

సంగారెడ్డి మున్సిపాలిటీలో

పార్టీల వారీగా వివరాలు ఇలా!

– కాంగ్రెస్ 22 బీఆర్ఎస్ 10 బీజేపీ 02 ఎంఐఎం 01లి ఇతరులు 03

మొత్తం వార్డులు 38

సదాశివపేట మున్సిపాలిటీలో..

పార్టీల వారీగా వివరాలు ఇలా! కాంగ్రెస్ 16 బీఆర్ఎస్ 08 బీజేపీ 01 ఇండిపెండెంట్ 01

ముందుగానే..ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ అభ్యర్థుల ప్రకటన!

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ అభ్యర్థులు ఎవరుంటారనే విషయాన్ని జగ్గారెడ్డి ముందుగానే ప్రకటించారు. ఎక్కడ కూడా ఇలా పేర్లను ప్రకటించే సాహసం ఏ పార్టీ కూడా చేయలేదు. ఈ విషయంలోనూ జగ్గారెడ్డి సక్సెస్ అయ్యారు. సంగారెడ్డి, సదాశివపేటల్లో ఛైర్ పర్సన్, మున్సిపల్ ఛైర్ పర్సన్ అభ్యర్థులుగా ప్రకటించిన వారంతా ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు. నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి వున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి దామోదర్ నరసింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాను. ఇంతటి విజయాన్ని అందించిన ఈ రెండు మున్సిపాలిటీల ప్రజలకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జగ్గారెడ్డి మాటను..విశ్వసించిన ప్రజలు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో జగ్గారెడ్డి మాటను ప్రజలు విశ్వసించారు. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే, ఒక్కో వార్డుకు రూ.8కోట్ల నిధులు ఇప్పిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. ఈ రెండు మున్సిపాలిటీల్లోనూ పేదలకు ఇళ్ల జాగాలు ఇప్పిస్తానన్నారు. సంగారెడ్డి, సదాశివపేటల్లో ప్రజలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. రోజూ పాలిచ్చే ఆవులాంటివాడినని, తనను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ అభ్యర్థులను గెలిపించుకోండి... అభివృద్ధి చేసే బాధ్యత నాది అంటూ భరోసా ఇచ్చారు. దీంతో ప్రజలు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.



# తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ 9 కాంగ్రెస్ 4 బీజేపీ 3 అభ్యర్థులు గెలుపు.

## బి ఆర్ ఎస్ కే తూప్రాన్ మున్సిపల్ పీఠం

## మాజీ వైస్ చైర్మన్ పై ----సాధారణ మేస్త్రి చెలిమెల కుమ్మరి రాములు 31 1 ఓట్లతో ఆదికంతో విజయం

తూప్రాన్ మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో తూప్రాన్ మున్సిపల్ శుక్రవారం జరిగిన ఫలితాలలో 16 వార్డులలో టిఆర్ఎస్ 9 కాంగ్రెస్ 4 బిజెపి 3 పార్టీ అభ్యర్థులు గెలిచారు టిఆర్ఎస్ కు తిరుగులేని మెజార్టీ రావడంతో వారి ఇప్పటికే చైర్మన్ పదవికిక్యాంపులో అభ్యర్థులు ఉన్నారు. మూడో వార్డు లో సమానం రావడంతో అధికారులు రికార్డింగ్ లో కూడా అలాగే రావడంతో డ్రా చేయగా బైరం సత్య లింగం గెలిచారు. ఒకటవ వార్డు నుండి బొంది రజిని రాఘవేంద్ర గౌడ్ ( బిఆర్ఎస్) రెండవ వార్డు నుండి చందా అశోక్ ( బిజెపి) మూడవ వార్డు నుండి బైరం సత్య లింగం (బి ఆర్ ఎస్) నాలుగో వార్డ్ నుండి రాథోడ్ జైపాల్ ( బిఆర్ఎస్) ఐదవ వార్డు నుండి చెలిమెల ప్రియాంక రఘుపతి ( బిఆర్ఎస్) ఆరవ వార్డు నుండి కొక్కొండ సమతా కాశిరెడ్డి( బిఆర్ఎస్) 7 వార్డు నుండి మన్నె స్వామి (బిజెపి) 8 వార్డు నుండి బొడ్డు రాధా శ్రీనివాస్ ( బిఆర్ఎస్) 9 వార్డు నుండి బొల్లిబోయిన ఐలయ్య యాదవ్ (బిఆర్ఎస్)10 వార్డు నుండి మునిరాతి లక్ష్మి ( బి ఆర్ ఎస్) 11 వార్డు నుండి బొల్లిం సత్యనారాయణ ( బిజెపి) 12 వార్డు నుండి రాముని గారి సప్నా నాగరాజు ( కాంగ్రెస్) 13వార్డు నుండి చెలిమిల రాములు ( బి ఆర్ ఎస్)14 వార్డు నుండి దుర్గం సబితా నాగేష్ ( కాంగ్రెస్) 15 వార్డు నుండి కొడిప్యాక అన్నపూర్ణ నారాయణ గుప్తా,16 వార్డునుండి బొడ్డు జోష్నా వేణు ( కాంగ్రెస్) అభ్యర్థులు తమ సమీప ప్రత్యర్థులతో గెలిచారు. బిఆర్ఎస్ నుండి తొమ్మిది మంది అభ్యర్థులు కాంగ్రెస్ నుండి నాలుగు బీజేపీ నుండి ముగ్గురు అభ్యర్థులు గెలిచారు. మున్సిపల్ పీఠాన్ని బి ఆర్ ఎస్ కి అనుకూల మెజార్టీ రావడంతో వారి నుండి ఒకరిని చైర్మన్గా ఎన్నుకునే అవకాశం ఉంది. ఎన్నికల అయిపోయినప్పటినుంచి బిఆర్ఎస్ కాంగ్రెస్ వారు బిజెపి వారు వేరు వేరు క్యాంపులు నిర్వహిస్తున్నారు. వైస్ చైర్మన్ ఎంపికపై సమీకరణ లుచేస్తున్నారు.

# చేతి వ్రాత నిపుణికి వెల్లువెత్తిన ప్రశంసలు

- సామాన్యుల్లో అసామాన్యుడు
- అక్షర శిల్పి ఎజాజ్ అహ్మద్ కు ఘనంగా సన్మానం
- 37 సంవత్సరాల నుండి ఏకైక యాజమాన్య సారధ్యంలో
- విజ్ఞాన భారతి పాఠశాల డైరెక్టర్ సత్తు.మహిపాల్ రెడ్డి...
- విద్యారంగంలో రాణిస్తున్న విద్యా సంస్థ....
- నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు......




మిరుదొడ్డి, మేజర్ న్యూస్.......మండల కేంద్రంలో విజ్ఞాన భారతి పాఠశాల గత 37 సంవత్సరాలుగా ఏకైక యాజమాన్య సారధ్యంలో గ్రామీణ ప్రాంతంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ నాటి నుండి నేటి వరకు ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దుతున్నట్లు పాఠశాల డైరెక్టర్ సత్తు మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లి దండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పేర్కొన్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.సామాన్యుల్లో అసామాన్యుడు గా ,అక్షర శిల్పి గా బిరుదులు పొందిన ఏజాజ్ అహ్మద్ కు తల్లి దండ్రుల ప్రశంసలు వెల్లువెత్తాయి. తల్లి దండ్రులు సామూహికంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.గ్రామీణ విద్యార్థులకు సుదీర్ఘ కాలంగా విద్యాసేవలు అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని సన్మాన గ్రహీత చేతి వ్రాత నిపుణులు కొనియాడారు.విద్యార్థుల ఎదుగుదలకు తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.తల్లి దండ్రుల ఆశయాలను , లక్ష్యాలను ఏకీభవిస్తూ ఉపాధ్యాయులు కృషి చేస్తే విద్యార్థి భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు .తెలుగు ,ఇంగ్లీష్,హిందీ మూడు భాషల్లో ఇచ్చిన చేతి వ్రాత శిక్షణతో తలరాత మారుతుందన్నారు. విద్యా బోధనలో అపార అనుభవం కలిగిన డైరెక్టర్ పర్యవేక్షణలో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులు అదృష్టవంతులని అన్నారు. ఈ కార్యక్రమంలో తోగుట శ్రీ భారతి పాఠశాల కరస్పాండెంట్ సత్యం తోపాటు పాఠశాల కరస్పాండెంట్ సత్తు, సుజాత ఉపాధ్యాయులు ఆంజనేయులు, సంపత్,తిరుమల రాణి, మంగ, స్వప్న, జ్యోత్స్న , వాణి తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# చేర్యాల మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ కైవసం.

- చేర్యాల మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో కారు హవా
- బిఆర్ఎస్ ఏడు స్థానాలు -కాంగ్రెస్ ఐదు స్థానాలు

చేర్యాల/మేజర్ న్యూస్. చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ 7 స్థానాలు,కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకున్నాయి. చేర్యాల మున్సిపల్ లోని 1 వ వార్డు -- ఒగ్గు వెంకటమ్మ (కాంగ్రెస్) 138 ఓట్ల మెజారిటీ,2 వ వార్డు -- కమలాపురం గీతాంజలి (బిఆర్ఎస్) 223 ఓట్ల మెజారిటీ ,3 వ వార్డు -- కొమ్ము రాజేశ్వరి (కాంగ్రెస్)450 ఓట్ల మెజారిటీ,4 వ వార్డు -- నిమ్మ సుప్రజ రాజీవ్ (బిఆర్ఎస్) 391 ఓట్ల మెజారిటీ,5 వ వార్డు -- వెలుగుల దుర్గయ్య(కాంగ్రెస్)339 ఓట్ల మెజారిటీ, 6 వ వార్డు -- ముస్త్యాల అరుణ బాల నర్సయ్య (బిఆర్ఎస్) 145 ఓట్ల మెజారిటీ,7 వ వార్డు -- పోతుగంటి ప్రసాద్ (కాంగ్రెస్) 317 ఓట్ల మెజారిటీ,8 వ వార్డు బునాది సురేష్ (బిఆర్ఎస్) 392 మెజారిటీ,9 వ వార్డు -- సదానందం (బిఆర్ఎస్)337 ఓట్ల మెజారిటీ,10 వ వార్డు -- మేడిశెట్టి ఉమ (బిఆర్ఎస్)153 ఓట్ల మెజారిటీ ,11 వ వార్డు -- ఇజాజ్ (బిఆర్ఎస్) 145 ఓట్ల మెజారిటీ,12 వ వార్డు -- అరిఫా బేగం (కాంగ్రెస్) 52 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.మ్యాజిక్ ఫిగర్ దాటడంతో చేర్యాల మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ కైవసం చేసుకుంది.ఈ ఫలితాలతో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.

# భర్త సస్పెండ్ భార్య ఘన విజయం

WARD Name : 2 , Reserved for : SC(W), Total Voters in Municipality Ward : 1168 , Total Vaild Votes : 1031 , Rejected Votes : 8 , NOTA Votes : 2

| | | | | |
|---|---|---|---|---|
| 1 | KAMALAPURAM GEETANJALI | BRS | 620 | Elected |
| 2 | MUSTHYALA TEJA | INC | 397 | |
| 3 | CHANDA SWAROOPA SHARON | BJP | 14 | |



చేర్యాల/ మేజర్ న్యూస్ : చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. మున్సిపాలిటీలో 2వ వారు నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి కమలాపురం గీతాంజలి, కాంగ్రెస్ పార్టీ నుంచి కాటం తేజ ఎన్నికల బరిలో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన గీతాంజలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి గట్టి పోటీ ఇస్తున్న క్రమంలో ఎన్నికల ప్రచారంలో పోలీసు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గీతాంజలి భర్త పాల్గొన్నాడనే నెమంతో పోలీసులు అధికారులు అతన్ని సస్పెండ్ చేశారు. కాగా కానిస్టేబుల్ సస్పెండ్ కు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమేయం. ఉందని భార్య ఆరోపిస్తూ స్థానిక అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో ఎన్నికల బరిలో నిలిచిన గీతాంజలి శుక్రవారం వెలువడిన ఫలితాల్లో 223 మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై ఘన విజయం సాధించారు.

# చేబర్తి జట్టు సేమి ఫైనల్ కి చేరడం అభినందనీయం

–చేబర్తి సర్పంచ్ ర్యాక శీ యాదగిరి



మర్కుక్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో నిర్వహించిన కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం నాడు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ చేబర్తి,శివార్ వెంకటాపూర్ జట్లు తలపడగా చేబర్తి జట్టు 11 రన్నుల తేడాతో విజయం సాధించి సేమి ఫైనల్ కి చేరుకుంది.కార్తీక్ ఒకే ఓవర్ లో వరుసగా 3 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కించుకున్నాడు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ 500 రూపాయలను చేబర్తి గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి,మర్కుక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్,ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ర్యాకం యాదగిరి మాట్లాడుతూ చేబర్తి జట్టు సేమి ఫైనల్ కి చేరడం అభినందనీయమని,సేమి ఫైనల్ గెలిచి,ఫైనల్లోకూడా గే ల వాలని ఆకాంక్షించారు.చేబర్తి జట్టుకి అవసరమైన క్రీడా సామగ్రి కోసం నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేబర్తి గ్రామ ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్,ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,బీజేపీ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంధమల్ల చంద్రం,గ్రామ మాజీ యూత్ అధ్యక్షుడు కొంతం గణేష్,మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్,క్రీడాకారులు శశిధర్, రమేష్, హరిబాబు,కర్ణాకర్,ప్రవీణ్,బాల్ రాజు,శ్రీను,కనకయ్య,మల్లేష్,కార్తీక్,డి.రమేష్,వెంకటేష్,పవన్ కళ్యాణ్, ఫించ్,హర్ష వర్ధన్ తదితరులు ఉన్నారు.

# కొమురవెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సంబరాలు



సూర్య మేజర్ న్యూస్ కొమురవెల్లి: చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సారధ్యంలో విజయం సాధించిన సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో గురువారం రోజున టపాసులు కాల్చి సంబరాలు చేయడం జరిగింది రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి చేర్యాల మున్సిపాలిటీ ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం జరిగింది రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలందరూ ఒకతాటిపై ఉండి అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కొమురవెల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గొల్లపల్లి పద్మా ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది మండలంలోని పలు గ్రామాల సర్పంచులు రసులాబాద్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ తపస్పల్లి సర్పంచ్ పుట్ట కనకరాజ్ లెనిన్ నగర్ గ్రామ సర్పంచ్ పరశురాములు మండల మండల మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి

– సర్పంచ్ శ్రీకాంత్



బెజ్జంకి,మేజర్ న్యూస్: గ్రామంలో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచుల ఫోరం అధ్యక్షులు,గూడెం సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ తెలిపారు.శుక్రవారం మండలంలోని గూడెం గ్రామంలో (ఆర్ డబ్ల్యూఎస్)ఏఈ అనిత,క్వాలిటీ కంట్రోల్ అధికారి మౌనిక తాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గూడెం అనుబంధ గ్రామం గుంటూరుపల్లెలో తాగునీటి సరఫరా,పైపు లైన్ నిర్వహణ, నీటి శుద్ధి ప్రమాణాలు,ట్యాంకుల పరిశుభ్రత వంటి అంశాలను సర్పంచ్ శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి మెరుగు యాదగిరి తో కలిసి పరిశీలించారు.ఎక్కడైనా లికేజీలు,సరఫరాలో అంతరయాలు ఉంటే వెంటనే అధికారులకు నివేదించాలని ఏఈ అనిత సంబంధిత సిబ్బందికి సూచిం చారు. మిషన్భగీరథ లైన్మెన్ రమేష్,కారోబార్ మొండయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- నూతన భవనంలో రోగులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం**

**- నారాయణరావుపేట పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాపు రెడ్డి, గ్రామ సర్పంచ్ బొంగరం ఎల్లారెడ్డి**




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ప్రజలకు అందుబాటులో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాపురెడ్డి, గ్రామ సర్పంచ్ బొంగురం ఎల్లా రెడ్డి లు అన్నారు. నారాయణరావుపేట మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావ్యవస్థకు చేరడంతో, 35 లక్షలతో ఫ్లోరింగ్, టైల్స్, రూపింగ్, యూపివిసి విండోస్, ఎలక్ట్రికల్ వర్క్, ప్లంబింగ్, సీసీ రోడ్లు, పెయింటింగ్ వంటి పనులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం హాస్పిటల్ ను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగుల కోసం పీహెచ్ సీ సెంటర్ లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు ఆర్ఎంపి, పిఎంపీల వద్దకు వెళ్లకుండా వైద్య సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లాల రమేష్ గౌడ్, పొన్నాల బాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోనయ్యగారి ఎల్లయ్య, వార్డ్ మెంబర్లు నవీన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దామరకుంట బడి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇస్తుంది

**- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**



మర్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంటలో శుక్రవారం పాఠశాల సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి వెంకటరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో శాస్త్ర విజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ విద్యార్థులలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తుందని, సృజనాత్మక ఆలోచనలకు దారితీస్తుందని తెలిపారు. విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాల ద్వారా నేర్చుకోవాలని సూచించారు. సైన్స్ ఉపాధ్యాయులు చిన్న బ్రాహ్మయ్య ల్యాబ్ ఏర్పాటు కోసం చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఈ వసతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల విద్యాధికారి వెంకటరాములు కూడా మాట్లాడి, శాస్త్ర విద్య పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు జిల్లా విద్యాధికారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తి నర్సింలు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ముగిచాయి

**- బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థులు 11...**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 4..**

**- బిజెపి పార్టీ అభ్యర్థులు 2... స్వతంత్ర అభ్యర్థులు 3**




దుబ్బాక మేజర్ న్యూస్..దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం రోజున ముగిశాయి. గత 11వ తేదీ వరకు వివిధ పార్టీలు బి అర్ ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ బి జె పి పార్టీల మధ్య హోరా హోరీ గా జరిగిన ప్రచారం. 11వ తేదీన వారి ఓట్ల ప్రక్రియ. వివిధ పార్టీల అభ్యర్థుల భవితవ్యాన్ని బాక్సులలో భద్రపరచి శుక్రవారం రోజున పలితాలు విడుదల చారు. బి అర్ ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ. బి జె పి పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటమిల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 3వ వార్డులో బి అర్ ఎస్ పార్టీ బి జె పి పార్టీ అభ్యర్థులకు సమానమైన ఓట్లు రావడం తో తిరిగి లెక్కించిన అంతే రావడం తో ఫలితం టైగా మారింది. దీంతో టాస్ వేశారు. బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థికి అదృష్టం వరించింది. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 20వార్డులు ఉండగా. బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థులు 11గెలుపొందాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నాలుగురు బి జె పి పార్టీ అభ్యర్థులు ఇద్దరు.. స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు గెలుపొందారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు. 1వ వార్డు కోటగిరి రమ్య. 3వ వార్డు కంకణాల ఎల్లవ్వ. 4వ వార్డు అధికం బాలకిషన్ గౌడ్. 5వ వార్డు కోలా నిరోష. 6వ వార్డు మూర్తి సంధ్య. 7వ వార్డు గోవిందగారి శోభారాణి. 9వ వార్డు వనం రమేష్. 12వ వార్డు బండి శ్రీలేఖ. 13వ వార్డు అస సులోచన. 16వ వార్డు దేవుని రాజు19వ వార్డు శ్రీరామ్ సంగీత. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు. 14వ వార్డు తునికి సురేష్. 15వ వార్డు అనంతుల బాగ్యమ్మ. 18వ వార్డు శ్రీరామ్ సరస్వతి. 20వ వార్డు ఐరేని అఖిల. బి జె పి పార్టీ అభ్యర్థులు. 2వ వార్డు గంబీర్ పూర్ కనక రాజు. 8వ వార్డు మెరుపుల సాయి కుమార్. స్వతంత్ర అభ్యర్థులు. 11వ వార్డు నందాల శ్రీకాంత్. 17వ వార్డు మహమ్మద్ చాంద్ మియా. ఏ ఐ ఎఫ్ బి పార్టీ10వ అభ్యర్థి బడుగు రాజు లు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

# గంగాపూర్ క్రికెట్ జట్టు సెమీ ఫైనల్




మర్కుకు మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్. క్వాటర్ ఫైనల్ మ్యాచ్లో బావనందాపూర్ , గంగాపూర్ మ్యాచ్ శుక్రవారం తలపడగా ముందుగా భావనందాపూర్ 10 ఓవర్లలో బ్యాటింగ్ చేయగా 52 రన్లు చేశారు గంగాపూర్ ఐదోవర్లలో 56 పరుగులు చేసి గెలుపొందడం జరిగింది ఈ మ్యాచ్లో గంగాపూర్ క్రీడాకారుడు దుర్జన్ సింగ్ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో నాలుగు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్ చారి చేతుల మీదుగా తీసుకోన్నా రు గంగాపూర్ జట్టు సెమీ ఫైనల్ లో అర్హత సాధించారు కెప్టెన్ హేమంత్ సింగ్ ఐలేని యాదవ్ కిరణ్ సింగ్ మహేందర్ సింగ్ ముఖేష్ సింగ్ అరవింద్ సింగ్ రామ్ సింగ్ గణేష్ సింగ్ నర్సింగ్ మదన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి

**- 108 ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ బోయిని సంపత్**



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: 108 ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని 108 ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ బోయిని సంపత్, ఈఎంఈ హరి రామ కృష్ణ లు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ డిస్టిక్ లెవెల్ టోర్నమెంట్ లో 108 అంబులెన్స్ సేవలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి పెరుమాండ్ల రాజు, పైలెట్ కర్రే కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# 16వ విడత సామాజిక తనిఖీ





దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల కార్యాలయం నందు రెండు మండలాలకు సంబంధించిన 30 గ్రామ పంచాయతీలకు జరిగిన 16వ విడత సామాజిక తనిఖీలో 1700 పనులకు గాను ఖర్చు చేయబడిన 10 కోట్ల 65 లక్షల రూపాయలకు తనిఖీ చేయడం జరిగిందని మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి తెలిపారు. దానికి గాను ఫైన్ గా 23000. రికవరీగా 37,000 పడడం జరిగిందన్నారు. చాలా పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని సామాజిక తానికి బృందం వారు గుర్తించడం జరిగిందన్నారు.

# ఒగ్గు రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన మాజీ కారోబార్, వాటర్ మెన్ ఒగ్గు రాములు ఇటీవల మృతి చెందగా, శుక్రవారం ఈ విషయాన్ని గ్రామ ఉప సర్పంచ్ ఒగ్గు రాజేష్, ప్రముఖ వ్యాపార వంగ రాజేశ్వర్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్లగా, ఆయన స్పందించి మానవత్వాన్ని చాటారు. తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఒగ్గు రాజేష్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, తమ అండ ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు మురళి, వార్డు సభ్యుడు ఏనుగుల యోగేష్, మొలుగు రాధగిరి, మొలుగు ప్రవీణ్, అనిల్ రాకేష్, వి.ఆర్.ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్



దుబ్బాక మేజర్ న్యూస్. మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు సిద్దిపేట పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ శుక్రవారం రోజున దుబ్బాక పట్టణాల్లోని కౌంటింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు సీసీ కెమెరాల నిఘా సిబ్బంది మోహరింపును సీపీ తనిఖీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సాయుధ పోలీసులతో నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు సంబంధించి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు . అభ్యర్థులు రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో సిద్దిపేట ఏసిపి స్థానిక సీఐ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా ' రూట్స్ , రోబోట్స్' సైన్స్ ఎక్స్‌పో

## - విద్యార్థుల మేధస్సుకు నిదర్శనం







రామచంద్రాపురం మేజర్ న్యూస్ : స్థానిక బీరంగూడ త్రివేణి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'రూట్స్ టు రోబోట్స్' సైన్స్ ఎక్స్‌పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 250 వర్కింగ్ మోడల్స్‌తో విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను చాటారు. ప్రధానాంశాలు:ఐప్రారంభోత్సవం: ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇక్రిశాట్ సైంటిఫిక్ ఆఫీసర్ సంతోష్ కుమార్ రాజా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ముఖ్య అతిథి సందేశం: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు గ్లోబల్ సైన్స్ పోకడలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు రానున్న క్వాంటం సైన్స్, పర్యావరణ హితమైన గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీల ప్రాధాన్యతను ఆయన వివరించారు. పుస్తక జ్ఞానంతో పాటు పరిశోధనాత్మక చింతన కలిగి ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సృజనాత్మకతకు వేదిక: పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి భవాని మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు 250కు పైగా వర్కింగ్ మోడల్స్‌ను ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించినట్లు తెలిపారు. చిరు ప్రాయం నుంచే పరిశోధనా దృక్పథాన్ని అలవాటు చేయడమే స్కూల్ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో భారతీయ సంస్కృతికి మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి ఉన్న అనుసంధానాన్ని విద్యార్థులు తమ నమూనాల ద్వారా అద్భుతంగా వివరించారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి వీరేంద్ర చౌదరి, సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, సి ఆర్ ఓ సాయి నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరించిన తీరుపై సందర్శకులు ప్రశంసల జల్లు కురిపించారు.

# పంచాయతీల్లో మొదలైన పాత బిల్లుల పంచాయితీ

## - ప్రత్యేక పాలనలో చేసిన పనులు బిల్లులపై వివాదం

కొండాపూర్ మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీల్లో పాత బిల్లుల అంశం చర్చనీయాంశంగా మారింది. గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక పాలనలో జరిగిన పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడంతో మాజీ ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ కావడంతో తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు కొత్త పాలకవర్గాలను కోరుతున్నారు.ఎంబి రికార్డులపై అనుమానాల ముసురు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గత పాలనలో చేసిన పనులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పనులు జరిగాయా? ఎంబి (మేజర్‌మెంట్ బుక్) రికార్డులు సక్రమంగా ఉన్నాయా? పూర్తి పనులకే బిల్లులు వేసారా? అనే సందేహాలతో చాలా గ్రామాల్లో బిల్లుల చెల్లింపులు నిలిపివేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాజకీయ వైరం ప్రభావం? కొన్ని గ్రామాల్లో రాజకీయ పక్షపాతం కూడా ప్రధాన కారణమనే చర్చ సాగుతోంది. తమకు అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే బిల్లులు చెల్లిస్తామనే వ్యాఖ్యలు వెలువడుతున్నాయనే సమాచారం వినిపిస్తోంది. ప్రత్యర్థులుగా పోటీ చేసిన వారికి బిల్లులు చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి.సొంత డబ్బులతో చేసిన పనులు చెల్లింపుల కోసం ఎదురు చూపులు ప్రత్యేక పాలనలో గ్రామాల్లో శానిటేషన్, త్రాగునీటి సమస్యలు, వీధి దీపాలు, పైపులైన్ లీకేజీలు, డీజిల్ సర్వీసులు వంటి అత్యవసర పనులు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు సొంత డబ్బులతో నిర్వహించామని చెబుతున్నారు. ఇప్పుడు ఆ ఖర్చులకు బిల్లులు ఇవ్వాలని వారు కోరుతున్నారు. అరకొర పనులు... పూర్తి బిల్లులా? మరోవైపు, కొన్ని గ్రామాల్లో అరకొర పనులు చేసి పూర్తి పనులు చేశామంటూ ఎంబి రికార్డులు నమోదు చేసి బిల్లులు క్లెయిమ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది.ఏ మలుపు తిరుగుతుందో? గ్రామపంచాయతీ ఖాతాల్లో నిధులు ఉన్నప్పటికీ పాత బిల్లులపై స్పష్టత లేకపోవడం గందరగోళానికి దారితీస్తోంది. పూర్తి విచారణ తర్వాతే బిల్లులు చెల్లించాలనే అభిప్రాయం ఒకవైపు, చేసిన పనులకు వెంటనే చెల్లింపులు చేయాలనే డిమాండ్ మరోవైపు ఉధృతమవుతోంది.

# రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం

## - భారీ మెజారిటీతో విజయం, ప్రజలకు కృతజ్ఞతలు

## - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలకు ప్రజలు అందించిన బహుమతిగా సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే విజయ రహస్యం నిత్యం ప్రజల్లో ఉండడం, 24 గంటలు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షించడం, పేదలకు ఆర్థిక సహాయం, సామాజిక--ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయిల్ రెడ్డి గారి నరసింహారెడ్డి పట్టణ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంగారెడ్డి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఘనవిజయం రెండు మున్సిపాలిటీలు కైవసం

## - కొండాపూర్ మండల నాయకుల కృతజ్ఞతలు

## - ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు



కొండాపూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి, సదాశిపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయానికి కొండాపూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టిజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కృషితో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసం కలిగించాయని తెలిపారు.నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి, ప్రజల అభిమానమే విజయానికి కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించిన మల్కాపూర్ ఎక్స్ రోడ్లో బాలసంచాపల్లి స్వీట్లు పంచుకున్నారు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కొండాపూర్ మండల కాంగ్రెస్ తరపున ఆత్మ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

# రాయికోడ్ పాఠశాలలో ఇంగ్లీష్ డే కార్యక్రమం




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ ఎం.పీ.పీస్ రాయికోడ్ పాఠశాలలో శుక్రవారం నాడు ఇంగ్లీష్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖైరతఅల్లి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఇంగ్లీష్ ప్రసంగాలు, పద్యపఠనం, సంభాషణలు, కథల వినిపింపు, పాటలు వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యార్థులలో ఇంగ్లీష్ భాషపై ఆసక్తి పెంపొందించడం, మాట్లాడే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ తెలిపారు.ఖైరథ్అల్లి మాట్లాడుతూ ప్రపంచంతో పోటీ పడాలంటే ఇంగ్లీష్ భాషపై పట్టు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం ఇంగ్లీష్ చదవడం, మాట్లాడడం అలవాటు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమం చివర్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు,తులసి, సల్మా, శోభ, మరియు విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపాలిటీ హంగ్

- అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ కు రానీ స్పష్టమైన మెజారిటీ
- కీలకం కానున్న ఇండిపెండెంట్ లు
- హాట్ టాపిక్ గా మారిన మున్సిపల్ రాజకీయం




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఎన్నికల అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా జిన్నారం మున్సిపల్ శివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు. మొదటి రౌండ్లో 14 టేబుల్ లపై, రెండో రౌండ్లో 6 టేబుల్ పై లెక్కింపు ప్రక్రియను ఎన్నికల అధికారులు, ఆర్వోల సమక్షంలో సిబ్బంది చేపట్టారు. ఫలితాల్లో ప్రధాన పార్టీల మధ్య ఓరాహోరీగా సాగింది. ఫలితాలు వెల్లడించిన అనంతరం అభ్యర్థులకు కమిషనర్ సిహెచ్.తిరుపతి , ఎన్నికల అధికారులు, ఆర్వోల చేతులమీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ 8, కాంగ్రెస్ 6, బిజెపి 4, ఇండిపెండెంట్ 2 స్థానాల్లో విజయం సాధించారు. పూర్తిగా వెలువడిన ఫలితాలు మ్యాజిక్ నెంబర్ కు అందుకోకపోవడంతో హంగ్ ఏర్పడింది. దీంతో ఇండిపెండెంట్ లు కీలకంగా మారనున్నారు. ప్రధాన పార్టీలు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మరి ఎవరి ఫలితాలు ఎంతవరకు వరిస్తాయో వేచి చూడాలి. జిన్నారం మున్సిపాలిటీ లో 20 వార్డులలో కౌన్సిలర్ గా గెలుపొందిన విజేతలు వీరే 1 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మానస రఘు 2 వార్డులో బిజెపి అభ్యర్థి ప్రతాప్ రెడ్డి 3 వార్డులో బీఆర్ఎస్ ఆశా దేవి శంకరప్ప 4 వార్డులో బిజెపి అభ్యర్థి బురెడ్డి గారి స్వప్న రాజేందర్ రెడ్డి 5 వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి శిల్పా నాగరాజ్ 6 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి జనార్దన్ 7 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వడ్డే కృష్ణ 8 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వడ్డే లక్ష్మీ కృష్ణ 9 వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి వుణ్యాల శ్రీలత 10 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి పూజారి ప్రమోద రాజు 11 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి బేల కృష్ణ 12 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ నాయక్ 13 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పర్వతాలు యాదవ్ 14 వార్డులో బిజెపి అభ్యర్థి కుమారస్వామి 15 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి 16 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి 17 వార్డులో బి.ఆర్.ఎస్ అభ్యర్థి బత్తుల మహేష్ 18 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎర్రవల్లి దినా ప్రవీణ్ 19 వార్డులో బిజెపి అభ్యర్థి బేగరి వెంకటేష్ 20 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ఆది గీతా రామకృష్ణ ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 12 వ వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియ జేసిన పులిమామిడి మమత రాజు..



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్, సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 12 వార్డు తరపున పోటీ చేసిన నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన 12 వ వార్డు ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పులిమామిడి మమత పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. రానున్న రోజుల్లో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారి తనయుడు పులి మామిడి మనోజ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలందరూ కలిసి భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డు ప్రజలు, అభిమానులు, మైనారిటీ సోదరులు మరియు పి ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## 15 వార్డులో ఇంద్రసేన విజయం సంచలనం

- కాంగ్రెస్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పులగుర్ల లక్ష్మారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి ఇంద్రసేన సమీప ప్రత్యర్థి పులిగిల్ల శ్రీనివాస్ పై విజయం సాధించడం చర్చనీయాంశం. మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి తనయుడు పులిగిల్ల శ్రీనివాస్ పై ఇంద్రసేన 40 ఏళ్ల చరిత్ర రాజకీయాలను తిరగరాసారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఇంద్రసేన ని అభినందిస్తూ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆయన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి అనూహ్య ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. ఈ విజయంతో కాంగ్రెస్ సత్తా నిరూపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గెలుపు పై పి.లక్ష్మారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రేటర్ బొల్లారం అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, స్థానికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7వ వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియజేసిన విజయ్ బుజ్జి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 7వార్డు తరపున పోటీ చేసిన నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన 7వ వార్డు ప్రజలందరికి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ విజయ బుజ్జి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. రానున్న రోజుల్లో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో 7వ వార్డు ప్రజలు, అభిమానులు, మైనారిటీ సోదరులు మరియు ఎంబిఆర్ యువసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5వ వార్డు ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియజేసిన కర్ర మహేష్ చౌహన్



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 5వార్డు తరపున పోటీ చేసిన నన్ను భారీ మెజారిటీతో గెలిపించిన 5వ వార్డు ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కర్ర మహేష్ చౌహన్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. రానున్న రోజుల్లో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థి కర్ర మహేష్ చౌహన్ కు శాలువా పూల దండలతో సత్కరించిన 5వ వార్డు ప్రజలు, అభిమానులు, మైనారిటీ సోదరులు పీఎస్ఆర్ యువసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి,సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలందరికీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా జగ్గారెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు. ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి వున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి దామోదర్ నరసింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాను. ఇంతటి విజయాన్ని అందించిన ఈ రెండు మున్సిపాలిటీల ప్రజలకు మరొక్కసారి జగ్గారెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.

## 29 వ వార్డులో శ్రీకాంత్ ఘన విజయం




సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో 29 వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బేగరి శ్రీకాంత్ ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి పై సుమారు 200 పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## 27 వ వార్డులో మంజుల నాగరాజు గౌడ్ విజయం



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో 27వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మంజుల నాగరాజు గౌడ్ ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి పై సుమారు 300 పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మంజుల నాగరాజుగౌడ్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వార్డ్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.

# పురపాలక పోరులో బిఆర్ఎస్ ఆధిపత్యం...

- ఐదు మున్సిపాలిటీలో గులాబీ హవా....
- గెలుపులో గులాబీ జోరు... ఎక్కువ స్థానాలు బిఆర్ఎస్ కే...
- ప్రధాన ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చిన బిజెపి...



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ హవా కొనసాగింది. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ లో మెజారిటీ స్థానాల్లో బిఆర్ఎస్ సత్తా చాటింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీ లో 26 వార్డులు ఉండగా అందులో కాంగ్రెస్ పార్టీ 10 వార్డులు గెలుపొందారు. 12 వార్డులు బి ఆర్ ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థులు నలుగురు ప్రధాన పార్టీలకు చుక్కలు చూపించి గెలుపొందారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో మొత్తం వార్డులు 18 ఉండగా, బి ఆర్ ఎస్ 9 వార్డు స్థానాలను కైవాసం చేసుకుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరు స్థానాల వార్డు సభ్యులను గెలుపొందారు. మరియు బిజెపి రెండు స్థానాలు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలుపొందారు. గడ్డపోతారం మున్సిపాలిటీ మొత్తం 18 వార్డులు ఉండగా అందులో బిఆర్ఎస్ బలపరిచిన వార్డు అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 03 ముగ్గురు గెలుపు పొందారు. స్వతంత్ర అభ్యర్థి ఒక్కరు గెలుపొందగా, గడ్డపోతారం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఆదిపత్యమే కొనసాగింది. జిన్నారం మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 8 వార్డులను బిఆర్ఎస్ పార్టీ గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు 6 మంది గెలుపొందారు. జిన్నారంలో మలుపు తిప్పిన బిజెపి నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో స్వాతంత్ర అభ్యర్థులు ఇద్దరు గెలుపొందారు. జిన్నారం అంటేనే బిఆర్ఎస్ కంచుకోట అని అంటారు. జిన్నారం పట్టణంలో కనపడని బిఆర్ఎస్ హవా అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ లో మొత్తం 22 వార్డులు ఉండగా బిఆర్ఎస్ బలపరిచిన 15 మంది అభ్యర్థులను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నాలుగు వార్డు స్థానాలను కైవసం చేసుకోగా, రెండు బీజేపీ, స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలుపొందారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో కూడా బిఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం ఉండడంతో చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో అని పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ఐదు చోట్ల టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లి విరిసింది.



## 21వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వీణ హరీష్ ఘనవిజయం

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి లోని 21 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వీణ హరీష్ ఘన విజయం సాధించారు. ఈ విజయం వార్డు ప్రజల అందరిదని వచ్చే ఐదేళ్లు వార్డు ప్రజల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు. నిర్మల జగ్గారెడ్డి ఆశీర్వాదంతో, తోపాజి అనంత కిషన్ ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో విజయం సాధించామని ఆమె అన్నారు. వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలలో వార్డు ప్రజలను భాగస్వామ్యం చేస్తామని ఆమె అన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను కౌన్సిలర్ సతీష్ రెడ్డి



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : మున్సిపల్ ఎన్నికల్లో 251 ఓట్ల మెజారిటీతో అఖండ విజయాన్ని అందించిన 31వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ జగ్గరి సతీష్ రెడ్డి తెలిపారు. నాపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన పొన్న దశరథ్ రెడ్డి



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో 11వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పొన్న దశరథ్ రెడ్డి ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి పై సంచలన విజయం తో గెలుపొందారు. ఈ సందర్భంగా దశరథ్ రెడ్డి మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## గెలుపొందిన అభ్యర్థులతో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సమావేశం

- 18వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి పోతారం సతీష్ టీఆర్ఎస్‌లో చేరిక





జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించిన 14 మంది కౌన్సిలర్ అభ్యర్థులు మున్సిపల్ ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్సీ సమక్షంలో ఇండిపెండెంట్ 18వ వార్డ్ అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో అభ్యర్థుల సంఖ్య 15 కు చేరింది. విజయం సాధించిన అభ్యర్థులందరికీ శంబిపూర్ రాజు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. శ్రమకు తగ్గ ప్రతిఫలం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు పనిచేసిన నాయకులు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో గులాబీ ప్రభంజనానికి ఇది నాంది అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ,మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ప్రకాష్ చారి, రవీందర్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ ,గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం - ఫలితాల్లో కాంగ్రెస్ జోరు, కనిపించని బిఆర్ఎస్ కమలం

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెల్లడించారు. మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారులు కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ముగించారు. మొత్తం 15 వార్డులకు గాను 15 టేబుల్స్ వేసి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించింది. ఫలితాల్లో 11 కాంగ్రెస్ కైవసం చేసుకోగా, 3 బిఆర్ఎస్, 1 బిజెపి లు కైవసం చేసుకున్నారు. ఫలితాలను కాంగ్రెస్ పార్టీ ఆదిత్యాన్ని చాటింది. విజయం సాధించిన అభ్యర్థులకు కమిషనర్ ఎన్నికల అధికారుల సమక్షంలో ధ్రువీకరణ పత్రాలను అందించారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కౌన్సిలర్ గా విజయం సాధించిన 15 మంది అభ్యర్థులు వీరే .1 వార్డు - బిజెపిబిపత్తి రామకృష్ణ 2 వార్డు - కాంగ్రెస్‌బిసురేఖ విట్టల్ 3 వార్డు - బిఆర్ఎస్ స్వప్న అభిషేక్ సెట్ కర్ 4 వార్డు - కాంగ్రెస్ దారం శంకర్ సెట్ 5 వార్డు - కాంగ్రెస్ కర్ర మహేష్ చౌహన్ 6 వార్డు - కాంగ్రెస్ భగవాన్ లక్ష్మణ్ 7 వార్డు -- బి ఆర్ ఎస్ విజయ్ బుజ్జి 8 వార్డు - కాంగ్రెస్ నగేష్ షట్కర్ 9 వార్డు -- కాంగ్రెస్ బాణాపురం రాజు 10 వార్డు - కాంగ్రెస్ హర్ష బేగం మైతాబ్ 11 వార్డు --కాంగ్రెస్ రుక్మిణి గోపాల్ రెడ్డి 12 వార్డు - కాంగ్రెస్ షారుక్ ఖాన్ 13 వార్డు - కాంగ్రెస్ వివేకానంద 14 వార్డు - కాంగ్రెస్ అజియ 15వ వార్డు- బిఆర్ఎస్ రూబీనా నజీబ్ కాంగ్రెస్- 11 వార్డులు బీఆర్ఎస్ - 3 వార్డులు, భాజపా-1 వార్డు విజయం సాధించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రామాయంపేట మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

## చైర్మన్ గిరి కైవసం చేసుకోనున్న గజవాడ లావణ్య, నాగరాజు.






**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మున్సిపల్ స్థానం కాంగ్రెస్ కైవసమైంది. తొలిసారి మున్సిపల్ గా ఏర్పడ్డ ఈ స్థానం బి.ఆర్.ఎస్ కు దక్కగా.. ఈ సారి కాంగ్రెస్ వశమైంది. 1) వ వార్డులో గజవాడ లావణ్య (కాంగ్రెస్) పాతూరి అనుపమ పై 281ఓట్లతో గెలుపు. 2)లో.. కొక్క ప్రవీణ్(దీ=ూ) అఖిల్ (స్వతంత్ర) గెలుపు. 3) లో..లంబాడీ రవి(కాంగ్రెస్) భాను (బీజేపీ) అభ్యర్థి పై గెలుపు. 4) వ వార్డులో బైరాం స్వప్న (కాంగ్రెస్) బీ .ఆర్.ఎస్ అభ్యర్థి పాతూరి ప్రభావతి పై 39 ఓట్లతో గెలుపు. 5)లో...చౌదరి చరిత(కాంగ్రెస్) పబ్బ చంద్ర కళ పై (బీజేపీ) గెలుపు. 6) లో..పుట్టి సందీప్ (కాంగ్రెస్) దీ=ూ అభ్యర్థి భాను పై గెలుపు. 7) వ వార్డులో గజవాడ నాగరాజు(కాంగ్రెస్)గోపిశెట్టి అనంత లక్ష్మిని.జె.పి పై 185ఓట్లతో గెలుపు. 8)జంగంపల్లి శివశంకర్( బీజేపీ)మంగలి బాలు(దీ=ూ )పై గెలుపు. 9) లో..దేవుని రంజిత్ (కాంగ్రెస్ ) (దీ=ూ) అభ్యర్థి మల్లేష్ పై గెలుపు. 10)వ వార్డులో మద్దెల మాధవి(దీ=ూ) బి.జె.పి అభ్యర్థి దోమకొండ తిరుమల పై 39 ఓట్లతో గెలుపు. 11) లో.. డాకీ శ్యామల(కాంగ్రెస్) (బిజేపి) అభ్యర్థి బాలమణి పై గెలుపు. 12)లో..పోచమ్మల నవనీత( కాంగ్రెస్) (దీ=ూ) అభ్యర్థి పుట్టి విజయ లక్ష్మీ పై గెలిచింది.





















# సంగారెడ్డి, సదాశివపేట ఓటర్లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు

## ఇచ్చిన హామీల మేరకు రూ.512 కోట్లు వెంటనే విడుదల చేయాలి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి ఆశీర్వదించిన ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి దిగినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గణనీయమైన స్థానాలు ఇచ్చారు. ఇందుకు మరోసారి ప్రజలకు కృతజ్ఞతలు. మున్సిపల్ ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించిన బిఆర్ఎస్ కార్యకర్తలకు, తెలంగాణ ఉద్యమ కారులకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలకే కాకుండా నియోజకవర్గంలోని గ్రామాల నుంచి వచ్చిన ప్రతి నాయకుడు, కార్యకర్త నిస్వార్థంగా కృషి చేశారు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివి. ఎన్నికల సమయంలో ×అఌఖుఅ చీఫ్ఱశీఖుశ్రీ జశీఅస్త్రతీవం పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ప్రతి వార్డుకు రూ. 8 కోట్ల ప్రత్యేక నిధులు ఇస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం వెంటనే: సంగారెడ్డి పట్టణానికి రూ. 304 కోట్లు సదాశివపేట పట్టణానికి రూ. 208 కోట్లు మొత్తం రూ. 512 కోట్లు విడుదల చేయాలి అదే విధంగా రెండు పట్టణాల్లో పేదల కోసం పది వేల ఇండ్ల స్థలాలు, పది వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నిధులు తెస్తారనే విశ్వాసంతో ఓటు వేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం వారి బాధ్యత. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున, వారి ఎమ్మెల్యేగా నేను కాంగ్రెస్ నాయకులను హామీలు అమలు చేయాలని గట్టిగా కోరుతున్నాను.




ఇవే కాకుండా:

పెన్షన్లను రూ. 4,000లకు పెంచాలి కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇవ్వాలి మహిళలకు ప్రతి నెల రూ. 2,500 వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15,000 అందించాలి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు